నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,22 జూన్ 2024

24న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో 'ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ జరుగుతుంది.

జిల్లాలోని అన్ని డివిజినల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు,మునిసిపల్ కార్యాలయాలలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించుటకు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకర్

నర్సాపురం,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన డీజీపీగా నియమితులైన ద్వారకాతిరుమలరావుని నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం శాసనసభ ప్రాంగణంలో డిజిపితో నాయకర్ కొద్దిసేపు ముచ్చటించారు.

బీచ్‌లో దుగ్గిరాలకు చెందిన నలుగురు గల్లంతు

- తీరానికి కొట్టుకొచ్చిన మూడు మృతదేహాలు
- బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురంలో తీవ్ర విషాదం
- ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే చింతమనేని దిగ్భ్రాంతి

ఏలూరు,మేజర్‌న్యూస్: పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామం నుంచి విహారయాత్రకోసం శుక్రవారం బయలుదేరిబాపట్లజిల్లా రామాపురం వద్ద గల బీచ్‌కు 11మంది యువకులు వెళ్లారు. యువకులు స్నానానికి దిగగా వారిలో ప్రమాద వశాత్తు 4గురు యువకులు గల్లంతయ్యారు. 5గురు సురక్షితంగా తీరానికి చేరినట్లు సమాచారం. వీరిలో ముగ్గురు మృతదేహాలు లభ్యం అవ్వగా మరో మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు. ప్రమాద ఘటన సమాచారంతెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫోన్లో మాట్లాడారు. ఈఘటన పట్ల ఆయన దిగ్భ్రాంతికి గురిఅయ్యారు.రెస్క్యూ అపరేషన్ ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలకు చింతమనేని ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం

- కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ

భీమవరం,మేజర్‌న్యూస్: భీమవరంలోని భారతీయ విద్యా భవన్ పాఠశాల నందు శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 'స్వయం,సమాజం కోసం యోగా' అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించిన యోగాడే కార్యక్రమానికి కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలశాఖసహాయమంత్రిభూపతిరాజుశ్రీనివాస్‌వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాశ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక భాగమని, ప్రస్తుత మన జీవన విధానంలో మార్పులు వచ్చాయని,మన ప్రాచీనజీవనవిధానాన్ని తిరిగి స్వీకరించాలని తెలిపారు. ఇందుకు మన ప్రధాని నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.

యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోఢీ అని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఎంపిక చేసే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమైన సందర్భంలో వారు ప్రత్యేకంగా యోగా గురించి ప్రస్తావించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో ప్రతీ రంగంలో తీవ్ర పోటీ నెలకొందని, దానితో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ టెక్నాలజీ, ఆధునిక సాధనాలు మూలంగా శారీరక శ్రమ తగ్గిపోయిందని, ప్రతి ఒక్కరు రోజు కనీసం 20 నిముషాలు శారీరక వ్యాయామం చేయాలని కోరారు.

తొలుత కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య ఇతర అధికారులు, విద్యార్థులతో కలిసి స్వయంగా యోగాను చేయడం జరిగింది.చివరిగా పాఠశాల యాజ మాన్యం కేంద్రమంత్రి,జిల్లా కలెక్టర్,తదితరులను శాలువాతో,పూల దండలతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా అదనపు ఎస్పీలు భీమారావు, ఏటీవీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం, డిజిపితో ఎమ్మెల్యే బొలిశెట్టి భేటీ

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:జనసేనపార్టీఅధినేత,రాష్ట్రఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో శుక్రవారం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ భేటీ అయ్యారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారక తిరుమలరావు (డిజిపి)ని శాసన సభ్యులు బొలిశెట్టిశ్రీనివాస్‌మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

29న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల రాజీకి కృషి

భీమవరం,మేజర్‌న్యూస్: 'పోలీసు అధికారులు,న్యాయవాదులు కోర్టుకు-కక్షిదారులకు మధ్యవారధిగా ఉండి జాతీయ లోక్ అదాలత్ ప్రాముఖ్యతను కక్షిదారులకు తెలియజేయాలని, ఈనెల 29న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలని ఫోక్సో కోర్టు న్యాయమూర్తి ఎన్.సోమశేఖర్ కోరారు. శుక్రవారం సాయంత్రం పోక్సో కోర్టులో స్థానిక న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) బి.అప్పల స్వామి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్ బాబు, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)పి.హనీషా,2వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) డి.ధనరాజు,డిఎస్‌పి వి.నారాయణ స్వామి రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుల్స్, న్యాయవాదులు కె.జ్యోతి,వి.సుబ్బారావు,ఆర్.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నూగొండపల్లిలో మంత్రి సారథి విజయోత్సవ వేడుకలు

అగిరిపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధి నూగొండపల్లి గ్రామంలో గురువారం రాత్రి నూతనంగా నూజివీడు నియోజకవర్గం శాసన సభ్యులుగా,రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి గా ఎన్నికైన సందర్భంగా కొలుసు పార్థ సారథిని ఘనంగా గ్రామంలో విజయోత్సవార్యాలీ,ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి పథం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు, తోటపల్లి గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్నేని శివ రామకృష్ణ, శోభనాపురంసర్పంచ్‌నక్కనబోయిన వేణు,దొండపాట ఏసుపాదం,మాజీసర్పంచ్‌లుమల్లవల్లి కోటేశ్వరరావు,మెర్ల నాగరాజు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంప్రదాయ దుస్తులలో అసెంబ్లీకి వెళ్ళిన ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం,మేజర్‌న్యూస్ : అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం రోజుశుక్రవారంమత్స్యకార సాంప్రదాయ దుస్తులలోఅసెంబ్లీకి హాజరైహాట్‌టాపిక్‌గా నిలిచారు. నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్. శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అనుచరులతో పాటు నాయకర్ బయలుదేరారు. సంప్రదాయంగా మత్స్యకారులు పంచి కట్టు,తలపాగా,ఒక చేతిలో వల,మరొక చేతిలో బుట్టతో వేటకు వెళ్తారు.

వారి జీవనం అలానే ఉంటుంది. అటువంటి మత్స్యకార సామాజిక వర్గ కుటుంబంలో పుట్టిన నాయకర్ మొదటిసారి అసెంబ్లీలోకి ఎమ్మెల్యేగా ప్రవేశిస్తూ ఆదుస్తులుధరించారు.అసెంబ్లీ ప్రాంగణంలో అనుచరులతో కలిసి నడిచి వెళ్తుంటే మీడియా ప్రతినిధులు అందరూ కెమెరాలను నాయకర్ వైపే ఉంచారు.ఒక చేతిలో వల,మరొక చేతిలో చేపను చూపిస్తూ ముందుకు కొనసాగారు. అసెంబ్లీలోనికి అనుచరులనుఎవర్ని రానివ్వకపోయినప్పటికీ నాయకర్ ప్రాంగణం వరకు నరసాపురం నుండి వెళ్లిన అభిమానులు నడిచారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భారతి సురేష్, కొప్పాడి కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణ,పార్టీ నాయకులు వలవల నాని, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, యడ్లపల్లి మహేష్, ఒడుగు యేసు, కొల్లాటి గోపి, ఆకేనా చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

1 నుండి అతిసార కేసుల వ్యాప్తి నియంత్రణపై అవగాహన

ఏలూరు,మేజర్ న్యూస్: డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం అతిసార కేసుల వ్యాప్తి(స్టాప్ డయేరియా క్యాంపెయిన్) నియంత్రణ ప్రధాన అంశంగా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ విస్తృతంగా చేపట్టేందుకు జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్ తదితర సంబంధిత శాఖల సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు యం.టి కృష్ణబాబు, అనిల్ కుమార్ సింఘాల్, ముఖ్య కార్యదర్శులు

శశిభూషణ్ కుమార్,జి.జయలక్ష్మి పలు సూచనలు,మార్గదర్శకాలను అందజేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.యస్.శర్మిష్ట, డిసిహెచ్‌ఎస్ పాల్ సతీష్ కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ఇ సత్యనారాయణ, నగరపాలక సంస్థ కమీషనర్ యస్. వెంకటకృష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.నాగేశ్వరరావు, డియల్ పివో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు

- మెరుగుదలకు అధికారులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీరవాసరం ఎస్టీ కాలనీ సమస్యలపై శుక్రవారం సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరవాసరం ఎస్టీకాలనీ స్థితిగతులపై అధ్యయనం చేయుటకు ఇంతకుముందే ఒక కమిటీనిఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో కమిటీ నివేదిక ఆధారంగా సమీక్షిస్తూ ఎస్టి కాలనీలో 82 కుటుంబాలకు సంబంధించి 251 మంది నివాసం ఉంటున్నారన్నారు. వీరికి పక్కా ఇళ్ళు ఉన్నాయా లేవా,రిజిస్ట్రేషన్ పట్టాలు ఉన్నాయా, అందరికీ ఆధార్ కార్డులు, రైస్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, విద్యుత్ కనెక్షన్, మంచినీటి కుళాయిలు, ఎన్ఆర్జిఎస్ జాబ్ కార్డ్స్, టాయిలెట్స్, తదితరాలపై ఆరా తీస్తూ వీటిలో ఏమైనా లేనివారికి వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మేరకు సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణానికి పరిశీలించాలని తెలిపారు.

మంచినీటి కుళాయిలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో వీరవాసరం తహాసిల్దార్ జె.సుశీల దేవి,ఎంపీడీవో పార్థసారథి, హౌసింగ్ ఏఈకెఎస్ఆర్‌సి హెచ్ మూర్తి, పంచాయతీరాజ్ ఏఈ మనోహర్, ఎలక్ట్రిసిటీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న టిడిపి మహిళా శ్రేణులు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో అడుగుపెట్టిన సందర్భముగా శుక్రవారం ఉదయం స్వామి వారి పాదాల వద్దనుండి మెట్లకు కుంకుమ పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగతడకల లక్ష్మీరమణి, రాజుపాలెం సర్పంచ్‌దేవి,తిమ్మాపురంఎంపీటీసీ కోయ్యల మూడి సరిత,మండల తెలుగుదేశం పార్టీ మహిళా శ్రేణులు పాల్గొన్నారు.

యోగాతో మనసుకు ప్రశాంతాత

- శిక్షకులకు కేంద్ర మంత్రి కార్యాలయంలో సత్కారం

భీమవరం,మేజర్‌న్యూస్: ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన బహుమతి యోగా అని, నేటి మానవాళికి ఒక వరం యోగ అని రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్ సభ్యులు వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. భీమవరంలోని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కార్యాలయంలో యోగ దినోత్సవం సందర్భంగా యోగసన, యోగ శిక్షకులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ట్‌ఆఫ్‌లివింగ్‌టీచర్‌కలిగొట్ల గోపాల్ శర్మ, అరసవల్లి సుబ్రమణ్యం, బిజెపి పట్టణ అధ్యక్షుడుకాగితసురేంద్ర,రామాయణం రమేష్, అల్లూరి సాయి దుర్గరాజు మాట్లాడారు. అనంతరం యోగ శిక్షకులు మేక రాజు,భవానీ, కేరాఘవ, శ్రీవెంకటేశ్వర్లు, రామాయణం రమేష్,శర్మలను ఘనంగా సత్కరించారు.

రంగుమారిన తాగునీరు... రోడ్డెక్కిన మహిళలు

ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ సరఫరా చేస్తున్న తాగునీరు ఎప్పటినుండో రంగుమారిన పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు , మహిళలు రోడ్డెక్కి ట్రాఫిక్ ను స్తంభింపజేశారు. మండలంలోని వడాలి గ్రామంలో ఈపరిస్థితి నెలకొంది. గ్రామంలో సరపరా చేసేతాగునీరు ఫిల్టర్ చేయకుండా పంపిస్తుండగా నీరురంగుమారిదుర్వాసనకొట్టివాడుకునేందుకు పనికి రావడంలేదని అనేకసార్లు గ్రామపంచాయతీఅధికారులకువిన్నవించిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో ఎంపీడీవో మురళి గంగాధరరావు , ఇఓపిఆర్టి దూలం లక్ష్మీనారాయణ , కార్యదర్శి జి రమేష్ , పంచాయతీ సిబ్బంది వచ్చి ఎడు రోజుల్లో గ్రామంలో బోర్లువేసితాగునీటినిసరఫరాచేస్తామని లిఖితపూర్వకంగా హామీఇవ్వడంతో గ్రామస్తులు , మహిళలు ఆందోళన విరమించారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు శుభాకాంక్షలు

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భముగా ద్వారకాతిరుమలతెలుగుదేశంపార్టీనాయకులుఆయన కార్యాలయము వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి ప్రసాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కూరాకుల వీర వెంకట సత్యనారాయణ(బుజ్జి),మండల వాణిజ్యసభ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, టిడిపి పార్టీనాయకులుగువ్వలమావుళ్ళరావు, కొలుకులూరి రవి పాల్గొన్నారు.

పాఠశాలలలో యోగా దినోత్సవం వేడుకలు

పెంటపాడు,మేజర్ న్యూస్: ముదునూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిజెపి పెంటపాడు మండల అధ్యక్ష్యులు దత్తు ప్రసాద్ అద్వర్యములో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్నారు. అక్కడ బాలబాలికలతో కలిసి యోగ ఆసనాలు వేశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు లక్ష్మి అందరికీ ఆసనాలు ధ్యానం సూర్యనమస్కారాలు వేయుంచి వాటి విశిష్టత చెప్పారు. నరిశే సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి వల్ల 195 దేశాలలో యోగ ని ఆచరిస్తున్నారని యోగ ని ప్రపంచానికి తెలియజేసింది. మన ప్రధాని నరేంద్ర మోదీజీ అని తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, బిజెపి నాయకులు పసుపులేటి అమ్మిరాజు, దత్తువెంకటేష్, కొరుమిల్లి శ్రీను, సర్పంచ్ ధాన్యలక్ష్మి బిజెపి నాయకులు పాలుగొన్నారు.

శ్రీ చైతన్యలో యోగాడే

పెనుగొండ,మేజర్ న్యూస్: స్థానిక పెనుగొండలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో యోగాస నాలను వేయించి, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి మూలమని, శ్వాస మీద ధ్యాస ఉంచి ప్రతి ఒక్కరూ రోజులో కనీసం 20 నిమిషాల యోగాకు కేటాయించాలని,యోగాసనాల ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పార్థసారథి,జోనల్ కోఆర్డినేటర్ రామారావు ,పాఠశాల డీన్ గనేశ్వరి,పాఠశాల ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్,సంధ్యలు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతృత్వానికి ఆర్య వైశ్యులు చిరునామా

పాలకోడెరు,మేజర్ న్యూస్: ఆర్య వైశ్యులు దాతృత్వానికి చిరునామా అని, సామాజిక సేవలో అందరికన్నా ముందుంటారని మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరు కోటేశ్వరరాజు అన్నారు.

శృంగవృక్షం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో జరిగిన పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఆయన మాట్లాడుతూ 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు, స్కేళ్లు,రబ్బర్లు, మరలు, బాక్సులు అందరికి పంపిణి చేయడం గొప్ప విషయం అన్నారు.వీటిని బహూకరించిన కూర్మాల బులి నాగేశ్వరరావు దంపతులకు ఆయన ధన్యవాదములు చెప్పారు. బీసీ సంఘం నాయకుడు దొంగ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం శోచనీయమన్నారు.

గ్రామ సర్పంచ్ జంగం సూరిబాబు మాట్లాడుతూ సమాజంలో పేద వర్గాలకు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్య వైశ్య సంఘం ఎంతో ప్రోత్సాహం ఇస్తోందని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు కోడి సత్యనారాయణ మాట్లాడుతూ తమ విద్యార్థులకు నోట్ పుస్తకాలు తదితర సామగ్రి నీ ఉచితంగా పంపిణి చేసిన దాత కూర్మాల బులి నాగేశ్వరరావు దంపతులకు ధన్యవాదములు తెలిపారు.

ఈ సభకు సంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా అధ్యక్షత వహించగా గ్రామ టీడీపీ అధ్యక్షుడు పెన్మేత్స వర ప్రసాద్ రాజు,ఎంపీటీసీ సత్యకృష్ణ,సోము రామకృష్ణ,యానాది శెట్టి,కూర్మాల నారాయణరావు,నాగరాజు, కుసుమగుప్త, శ్రీనివాసరావు,వార్డ్ మెంబర్ సోము దుర్గా భవాని,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుమార్,అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలలో యోగా దినోత్సవం

పాలకొల్లు,మేజర్ న్యూస్: పట్టణ పరిధిలో గల జివిఎస్‌విఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ యోగాతో లభించే శారీరక. మానసిక. ఆధ్యాత్మిక. ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించటానికి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవనీ ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలని 2014లో ఐక్యరాజ్యసమితి వారు సూచించారన్నారు. అనంతరం విద్యార్థులతో యోగ ప్రతిజ్ఞ చేయించి, యోగాసనాలు చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్ననాటి నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

– చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ

నర్సాపురం,మేజర్ న్యూస్ : విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవర్చు కుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. శ క్రవారం పట్టణంలోని సంసిద్ స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చైర్పర్సన్ మాట్లాడుతూ క్రమశిక్షణ ఉంటే చదు వులో రాణించవచ్చని,చదువుతోపాటు ఆటలు ఆడటం కూడా నేర్చు కోవాలని, శారీరక దృఢత్వానికి ఆటలు ఎంతో తోడ్పడ తాయ న్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రాముఖ్యతను, అవసరాన్ని ఆమెవిద్యార్థులకు తెలియజేశారు. స్కూలు యాజమాన్యం చైర్ పర్సన్ కు జ్ఞాపికను అందజేశారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహానికి క్షీరాభిషేకం

భీమవరం,మేజర్ న్యూస్: భీమవరంలో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి క్షీరాభిషేకం చేసి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలుపుతున్న దళిత, బహుజన నాయకులు, టీడీపీ, బీజేపీ, జెనసేన కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో నాయకులు జై భీమ్ పీపుల్స్ జేఏసీ అధ్యక్షులు సిరింగుల. వెంకటరత్నం, అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. భరత్ కుమార్, అంబేద్కర్ఆలోచన ఫౌండేషన్ నాయకులు డి.కె.వి.ప్రకాష్,మాజీ కౌన్సిలర్ ఎద్దు.యేసుపాదం, కె.సి.రాజు, మాంద్రు.సందీప్, నీతి పూడి.సుధాకర్, గొర్ల. గోపి,కృష్ణ ప్రసాద్, విజయ్ కుమార్, మావుళ్ళు, రాము, జ్యోతిబాబు, చిన్ని, సింహచలం పాల్గున్నారు.

చింతలపూడి లిఫ్ట్ పనులలో సమన్వయం

– అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ముందుకు తీసుకువెళ్లేందుకు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇరిగేషన్,జాతీయ రహదారులు, రెవిన్యూ అధికారులతో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ 7 నియోజకవర్గాల పరిధిలో 4.5 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న అవరోధాలను అధిగమించి పనులను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఒకటి రెండు చోట్ల వివాదాస్పద భూమికి సంబంధించి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఎన్.హెచ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఇరిగేషన్ ఎస్ఈ కె. శ్రీరామకృష్ణయ్య ,ఎన్.హెచ్.ఏపీడీ జి.దుర్గ ప్రసాద్, స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు ఎం. ముక్కంటి, ఆర్.వి.రామనాయక్, చింతలపూడి తహసీల్దార్ పీవి. గోపాలకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో యోగ డే వేడుకలు

పెదవేగి,మేజర్ న్యూస్: యోగ సాధనవల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహంగా ఉంటామని యోగ శిక్షకురాలు కే శ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక భాగమని అధునాతన కాలంలో యాంత్రిక ప్రపంచంలో ప్రతి ఒక్కరికి యోగా చేయటం వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. స్థానిక దుగ్గిరాల సెయింట్ జోసఫ్ దంత వైద్య కళాశాలలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ప్రజాదంత వైద్య విభాగం, ,ఎన్.ఎస్.ఎస్ విభాగం వారు యోగా క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రెవ.జి మోజెస్,రెవ ఫా.ఎల్ ఫిలిక్స్, ప్రిన్సిపాల్ డా.ఎన్ స్లీవరాజు,ప్రజాదంత వైద్య విభాగం డా యమ్.పావన సంధ్య,డి.టిప్రశాంత్,యమ్.అనూహ్య, జి.జాకెబ్ ప్రశాంత్. స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు,హౌస్ సర్జన్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి రామానాయుడు

పాలకొల్లు,మేజర్ న్యూస్: రాష్ట్ర శాసనసభ సమావేశాల తొలి రోజున ఎమ్మెల్యేగా రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేయించగా దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం బచ్చయ్య చౌదరికి అభివాదం చేశారు. సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్‌ల వద్దకు వెళ్లి అభివందనాలు తెలిపారు. వీరంతా రామానాయుడుకు శు భాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోను కొద్దిసేపు ముచ్చటించారు.

మూడవరోజు కొనసాగుతున్న అన్న క్యాంటీన్

కైకలూరు,మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమిఆధ్వర్యంలో కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అయినా సందర్భంగా కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనువాస్ ఆదేశాలు మేరకు 3.వ రోజు కూడా అన్నా క్యాంటిన్ కొనసాగుతుంది. రెక్కాడితే డొక్కాడని నిరుపేదలకు కడుపునిండా భోజనం పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహకులు జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) తెలుగు యువత రాష్ట్ర కార్యాదర్శి పుల రాజీ, మాట్లాడుతూ శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు ఈ క్యాంటీన్ కొనసాగుతుందని అన్నారు.శుక్రవారం భోజనం ఏర్పాటు చేసిన దాత జనసేన నాయకులు వర్రె హనుమ ఈ కార్యక్రమంలో. తోట లక్ష్మీ , బోయిన రాజేష్ , వడ్డీ సాధికార కమిటీ చైర్మన్ బడే ఏసు రాజు, త్రినాధరాజు,మంగనేని రామకృష్ణ, తులసి పూర్ణ వడ్డాపుప్రసాద్,మునగాలపృథ్వీ,పలువురు పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధనా స్థానం నూతన ఎ.డి.ఆర్‌గా డా.టి.శ్రీనివాస్

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : మారుటేరులోని ప్రాంతీయ వ్యవ సాయ పరిశోధనా స్థానం నూతన ఎ.డి.ఆర్‌గా డా.తాడి శ్రీనివాస్ భాధ్యతలు స్వీకరించారు. గుంటూరు లాంఫారంలోని విశ్వ విద్యాలయ కేంద్ర కార్యాలయం నుండి దీనికి సంబందించిన ఉత్తరువులు వెలువడటం జరిగింది. ఇప్పటి వరకు ఈ స్థానంలో పనిచేసిన డా.డి.శ్రీనివాస్ రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గా బదిలీపై వెళ్లరు. ఈ ఖాళీలో డా.తాడి శ్రీనివాస్ ను నూతన ఎ.డి.ఆర్ గా నియమితులు అయ్యారు, ఈ సందర్భంగా పరిశోధనా స్థానంలోని బోధన, బోధనేతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో ఆయన ఇదే పరిశోధనా స్థానంలో వివిధ స్థాయిల్లో పనిచేయడం వల్ల ఆయనకు పరిశోధనా స్థానంపై పూర్తి అవగాహన ఉన్నది.

యోగసనాలతో పరిపూర్ణ ఆరోగ్యం : ఐసీడీఎస్ పీడీ పద్మావతి

పెదవేగి,మేజర్ న్యూస్: యోగసనాలతో పరిపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ పీవీ ఎల్.పద్మావతిఎ అన్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెదవేగి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి శుక్రవారం యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రతిఒక్కరు యోగాసనాలు చేయడం మంచిదని, దీంతో వారి ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె చెప్పారు. సీడీపీవోలు కె.విజయలక్ష్మి, ఎం.ఎస్. రాజశేఖర్, ఈవో విమల్లిక, సూపర్వైజర్ సీహెచ్.పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు కృ ప్రవేణి, అనూరాధ, మల్లిక పాల్గొన్నారు.

ట్రాక్టర్లను ఆర్బీకేల దగ్గర ఉంచాలి

– లబ్దిదారులకు సూచించిన జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా

పెదవేగి,మేజర్ న్యూస్ : రైతు సేవాకేంద్రాలద్వారా తీసుకున్న ట్రాక్టర్లు, అనుబంధ వ్యవసాయ యంత్రపరికరాలను రైతులకు అం దుబాటులో ఉండేలా సంబంధిత రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే)లో అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా చె ప్పారు. కస్టమర్ హైరింగ్ సెంటర్(సీహెచ్సీ)ల ద్వారా ప్రభుత్వ ఆర్థికసాయంతో పొంది. పెదవేగి మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఉం చిన ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ అనుబంద యంత్ర పరికరాలను హబీబ్ భాషా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన రైతులు కొంత రుసుమం చెల్లించి, వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పెదవేగి మండలంలో 28 ట్రాక్టర్లు, ఇతర యంత్ర పరికరాలను 40శాతం రాయితీపై అందించగా, దెందులూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 62 ట్రాక్టర్లు. ఇతర అనుబంధ పరికరాలను అందించామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు బాలాజీకుమార్,మండల వ్యవసాయాధికారిణి ఎం.ప్రియాంక,ఆర్మీకే సిబ్బంది ఉన్నారు.

సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా యోగ దినోత్సవం

ఏలూరు,మేజర్స్యూస్: ఎన్‌సిసి 19వ ఆంధ్ర బెటాలియన్ కర్నూల్ ముఖర్జీ ఆదేశాల మేరకు స్థానిక డా.సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సాయికుమారి శంకర్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులచే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు యోగ పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. అంతేకాక యోగాసనాలు వాటి వలన కలిగే ఉపయోగాలు ఆరోగ్య సూత్రాలు ప్రజలందరికీ అవగాహన కలిగించే విధంగా యోగాసనాల ప్రదర్శన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకుగాను సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వంకినేని రఘు కుమార్,ఎన్‌సిసి విద్యార్థులను ఆఫీసర్లను,గురువులను అభినందించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

పెనుగొండ,మేజర్ న్యూస్: స్థానిక ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా విభాగము ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్,మహిళా సాధికారత సంయుక్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.విఅప్పారావు మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరికి చాలా అవసరమని అన్నారు. పెనుగొండ గవర్నమెంట్ హాస్పిటల్ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సులక్షణమని మాట్లాడుతూ పౌష్టికాహారం యోగ, ఎక్సర్సైజ్ క్రమంగా ఉన్నట్లయితే అనారోగ్య ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. మార్టేరు గ్రామానికి చెందిన యోగా గురువు పి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వివిధ రకాలైన యోగాసనాల ప్రాముఖ్యత యోగా వల్ల ఉపయోగం ఏ శారీరక రుగ్మతను ఏ ఆసనంతో నయం చెయ్యవచ్చో వివరించారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాపిరెడ్డి, ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ చిరంజీవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ టి.దివాకర్, పీ.మీరయ్య, ఆర్.ఎన్. శ్రీనివాసులు, తెలుగు అధ్యాపకులు సురేష్ ,మహిళా సాధికార విభాగ కన్వీనర్ కవిత కుమారి,డాక్టర్ లక్ష్మీకాంతమ్మ ,మహిళా సాధికార విభాగ సభ్యులు ,మార్టేరు యోగ విభాగ సభ్యులు,పెనుగొండ గవర్నమెంట్ హాస్పిటల్ ఎమ్ ఎల్ హెచ్ పి సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన ఏలూరు జిల్లా డీపీఓ శీర్ష ఆసనాలు

ఏలూరు: అంతర్జాతీయ యోగ దినోత్సవం వట్లూరు,టి.టి.డి.సి కేంద్రంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఏలూరు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ శీర్ష ఆసనాలు వేసి అందర్నీ అలరించాయి. మాజీ సైనికుడైన డీపీఓ సమాజానికి స్ఫూర్తిని ఇచ్చే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అందరికి ఆదర్శంగా ఉండడం అనవయితీ. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు జరిగిన 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన 'యోగ ఫర్ సెల్ఫ్,సొసైటీ' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శీర్ష ఆసనం వేసి ఆశ్చర్య పరిచారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీపీ సోనీ

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి కావాలని ఎంపీపీ మైలబత్తుల సోనీ అన్నారు. శుక్రవారంమండలంలోని య ర్రం శెట్టి పాలెంలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్‌ను ఆమెపంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా జరిగిన సభకు సర్పంచ్ యర్రం శెట్టి నాగ ముత్యమాంబ అధ్యక్షత వహిం చారు. జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగ రాల రమేష్ నాయుడు, వైయస్ బాబులు తదితరులు మాట్లాడారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ శ్రీదేవి వాసు,యర్రం శెట్టి బాబ్జి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం ధ్వంసం చేసిన పోలీసులు

కైకలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి వారి ఆదేశాల మేరకు కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 67 కేసులలో గతంలో సీజ్ చేయబడిన మద్యం బాటిళ్లను సుమారు 422 లీటర్ల మద్యం సీసాలను ధ్వంసం చేశారు. శుక్రవారం ఏలూరు అడిషనల్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఏ గణపతి బాబు ఆధ్వర్యంలో మధ్యవర్తుల సమక్షంలో కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ,వారి సిబ్బందితో సదరు మద్యం సీసాలను ధ్వంసం చేశారు.

విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుపై హర్షం

భీమవరం,మేజర్ న్యూస్: జగనన్న విదేశీ విద్యా పథకాన్ని అంబేద్కర్ విదేశీ విద్యా పథకంగా మార్పుపై భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో స్థానిక పట్టణ అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించిన అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యతో అనేకమంది పేద ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ ఓసి విద్యార్థిని విద్యార్థులకు విదేశాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సహించారన్నారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న పేరుతో నామమాత్ర ఆర్థిక సహాయాన్ని అందించి పేదవిద్యార్థుల విదేశీ చదువులకు ఆటంకం కలిగించారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఎద్దు ఏసుపాదం మాత సురేష్,మీసాల జయరాజు,టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్య రాజు,గూడూరి సుబ్బారావు,టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

తనువును, మనసును, ఆత్మను ఏకం చేసేది యోగ

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రతిరోజు యోగాభ్యాసం చేయడం వల్ల మనిషి ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉండడంతో పాటు నిరాశ నిస్పృహలకు చక్కటి ఔషధం యోగ అని సిస్టర్ మెర్సీ అన్నారు. స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఎన్‌సిసి విభాగం వారు నిర్వహించిన యోగా దినోత్సవంలో ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎన్‌సిసి క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం ప్రపంచానికి అందిం చిన బహుమతి యోగ అన్నారు. మనసుకు శరీరానికి ఉన్న సంబంధాన్ని యోగా తెలియజేస్తుందని, యోగాభ్యాసం మానవ జీవితంలో అనేక సమస్యలకు పరిష్కారాన్ని సూచిస్తుందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఎన్ సి సి ఆఫీసర్ మేజర్ డాక్టర్ సెలీన్ రోజ్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో ప్రధాని మోడీ జాతీయ యోగా దినోత్సవ వేడుకను ప్రతిపాదించి ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

కళాశాల తెలుగు హిందీ విభాగాధిపతి డా.మహాలక్ష్మి మాట్లాడుతూ మానవుని శారీరిక మానసిక శ్రేయస్సుకు యోగాభ్యాసం బహు ప్రయోజనకారి అన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

కైకలూరు,మేజర్ న్యూస్: నిరుపేద దళితులు ప్రతిభ ఉన్న విద్యార్థులకు విదేశాల్లో చదువుకోవాటానికి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా 1200 మంది దళిత విద్యార్థులను విదేశాల్లో చదువుకోవాటాని రుణ సదుపాయం కల్పించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగన్ పేరు తీసేసి గతంలో ఉన్నట్టు " అంబేద్కర్ విదేశీ విద్య " అని ఉత్తర్వులు జారీచేసి చరిత్రకారుడుగా ఉన్నారు.టిడిపి యస్.సి సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జిల్లా టిడిపి క్రిష్టియన్ సెల్ కార్యదర్శి సదర్ల సూరి,నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి ఈదా వెంకటస్వామి,మండల టిడిపి యస్.సి సెల్ నాయకులు వాసిపల్లి సతీష్ ఖన్నా,మండవల్లి టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు కారి రాజు,టిడిపి యస్.సి నాయకులు గడిదేశి విజయ్ కుమార్,భూపతి జ్ఞానేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఆర్.ఐ.లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి గోపాలపురంలో గల ఎన్.ఆర్.ఐ.ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎన్.ఎస్.ఎస్. విభాగం,ఉమెన్ ప్రొటెక్షన్,గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యం కళాశాల ప్రాంగణంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎ.ఝాన్సీ లక్ష్మీ, యోగా టీచెర్, ఐ.ఎస్.ఓ ఎ.పి. మహిళా సాధికారతకోసం యోగా అంశం పై అవగాహన కల్పించారు. యోగాసనాల విశిష్టతను వివరిస్తూ విద్యార్థినిలతోఅభ్యాసం చేయించారు. సి.ఎస్.ఇ.డీన్ డా.కె.వి.సాంబ శివరావుధ్యానం, శ్వాసకు సంబంధించిన ఆసనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా ఆర్. వెంట్రావు, ప్రిన్సిపాల్ డా సి.నాగ భాస్కర్, అకడమిక్ డైరెక్టర్ డా జి.సాంబశివరావు, సి.యస్.ఇ. డీన్ డాఎఎ కె.వి. సాంబశివరావు,ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డా? ఆర్.సునీత,కో-ఆర్డినేటర్ సి.హెచ్.స్వాతి ,ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ ఇ. శ్రీనివాసు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వివిధ పాఠశాలలో యోగా దినోత్సవం

భీమడోలు,మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యాధికారి భాస్కర్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు హైస్కూల్లోనూ, పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన ఆధ్వర్యంలో గ్రామ పరిధిలోని ఆజాదికి అమృత సరస్సు వద్ద, భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, అన్నేవారి గూడెం ఎంపిపి ప్రాథమికోన్నత పాఠశాల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

అన్నే వారి గూడెంలో విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడ్డారు.ఈ సందర్భంగా నిర్వహించిన యోగాసనాల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు సాయి, కిరణ్, నాగమణి లకు పాఠశాల యాజమాన్యం తరఫున బహుమతులను అందజేసి సత్కరించారు.

పరీక్ష వ్రాసేందుకు వెళుతూ మృత్యు ఒడిలోకి

- ఇటు పుట్టింటిలోనూ,అటు అత్తింటిలోనూ విషాదఛాయలు

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : పరీక్ష వ్రాసేందుకు వెళుతూ ఓ యువతి మృత్యు ఒడిలోకి వెళ్ళింది. ఉన్నత విద్య చదివి,అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశను హఠాత్తుగా మృత్యువు కబళించడంతో ముువతి మృతి చెందింది. దీనితో అలుముకున్న సంఘటన ఇది. వివరాల్లోకి వెళితే మండలంలోని మార్టేరు శివ రావు పేట గ్రామానికి చెందిన దేవగానుగుల గీత వాణి(23)కి ఉండ్రజవరం మండలం వెలివెన్ను గ్రామానికి చెందిన భర్త పాసిక వెంకటేశ్వర రావు తో ఇటీవల వివాహం అయ్యింది. అయితే పెనుగొండ కళాశాలలో ఎమ్ బి ఏ రెండవ సంవత్సరం పరీక్ష రాయటానికి శుక్రవారం పది గంటలకు పెనుగొండ రోడ్డులో నెగ్గిపూడి లాకులు దగ్గర రహదారి దాటుతుండగా లారీ ఢీ కొనడంతో గీతా వాణి అక్కడికక్కడే మృతి చెందింది. ఈమె ఇటీవల పుట్టిల్లు మార్టేరు శివరావుపేటకు పరీక్షలు వ్రాసేందుకు వచ్చింది. వివాహమైన కొన్ని నెలలకే గీత వాణి మృతి పట్ల ప్రమాద దృశ్యాన్ని చూసిన పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

యోగాతోనే ఆరోగ్యం

- నరసాపురంలో పలుచోట్ల యోగా దినోత్సవం

నరసాపురం,మేజర్ న్యూస్ : యోగ తోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని, బిపి, షుగర్, థైరాయిడ్, లాంటి సమస్యలు దూరం అవటంతో పాటు మానసిక ఉల్లాసంగా ఏర్పడుతుందని పలువురు అన్నారు. మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఐయల్‌టిసి కన్వీనర్ కలవకొలను నాగ తులసి రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వైస్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి గంగరాజు, సివిల్ జడ్జ్ కే శ్రీనివాస్, ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు, డీన్ గంధం రామకృష్ణ , చల్ల దానయ్య నాయుడు, కానూరు బుజ్జి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ యాకోబ్ తదితరులు పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో జరిగిన యోగా దినోత్సవంలో మునుకోటి వెంకటేశ్వరరావు, పులపర్తి వెంకటేశ్వరరావు,గన్నా బత్తుల శ్రీనివాస్,లు పాల్గొన్నారు. సూర్య కళాకారులు జరిగిన కార్యక్రమాలు సెక్రెటరీ ఘంటసాల బ్రహ్మాజీ కాపుల కొ డప హై స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని యోగా వల్ల కలిగే లాభాలను వివరించారు.

శారీరక మానసిక ఒత్తిడి అధిగమించేందుకు యోగ సాధనం

ఏలూరు,మేజర్స్యూస్:యోగదినోత్సవం, జూన్ 21న పురస్కరించుకుని ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలపై అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూపారాణి ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పేరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ సిబ్బందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో ఉండి శారీరక మానసిక స్ట్రెస్ నుండి విముక్తిని పొందడానికి చాలా ఉపయోగకరమైనటువంటి యోగ నిర్వహించడం సిబ్బందికి ఆరోగ్య శారీరక ఇతర సమస్యల నుండి విముక్తి పొందగలుగుతారని తెలిపారు.

సిబ్బందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన స్కై యోగా సెంటర్ అశోక్ నగర్ వారు పి వెంకటేశ్వరరావు ఎన్ గౌరీ శంకర్ చిన్ని సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగాలో ఉన్న ఉపయోగాలను గురించి యోగాసనాలను గురించి సిబ్బందితో యోగాసనాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్ శేఖర్,ఏ ఆర్ డి ఎస్ పి శ్రీ హరి,ఆర్ఐ పవన్ కుమార్,ఆర్ఎస్ఐలు,ఏ ఆర్ ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

ఆకుతీగపాడులో ఏరువాక రైతు మహోత్సవం

పెంటపాడు,మేజర్ న్యూస్: దేశానికి అన్నం పెట్టే రైతు సుభిక్షంగా ఉంటేనే, దేశం బాగుంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోణాల భీమారావు అన్నారు. వ్యవసాయానికి రైతు ఉపయోగించే పనిముట్లను పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి శుక్రవారం పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో ఏరువాక నిర్వహించారు.

ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి ఆనంద్ ,తెలుగు రైతుజిల్లా అధ్యక్షులు పాతూరు రాంప్రసాద్ చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, గ్రామసర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, తెలుగు రైతు సంఘం మండల అధ్యక్షులు బుద్ధన ధనరాజు, టిఎన్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి నాగరాజు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంకా అప్పారావు, ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు,కే ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మెరుపో జాన్‌రాజు,గ్రామపంచాయతీ కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి,గ్రామ రెవెన్యూ అధికారి ఎన్.రామకృష్ణదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలలో పెరుగుతున్న దొంగతనాలు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రధాన రహదారిలో రాజేష్ కాంప్లెక్స్ నందు ఇటీ వల కొద్ది రోజుల క్రితమే షట్టర్ తాళాలు పగలగొట్టి సీసీ కెమెరాలు బైక్ తాళాలు దొంగలించిన వైనం మరు వకముందే గురువారం రాత్రి ఫ్యాషన్ బట్టల షోరూమ్ షట్టర్ తాళాలు పగలకొట్టి సుమారు 1 లక్ష రూపాయలు ఖరీదు గల బట్టలను 30 వేల రూపాయలు నగదును తొంగిలించారు. గతంలో పోలీసు నైట్ బీట్లు నిర్వహించేవారు. నిత్యం క్షేత్రానికి వేలాది మంది భక్తులు వస్తూ ఉంటారు. శని ఆదివారాల్లో కనీసం ప్రధాన కూడలిలో కూడా పోలీస్ వారు కనబడరు ట్రాఫిక్ ఇబ్బందులతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని నైట్ బీట్ కానిస్టేబులు ను గ్రామ ప్రధాన కోడలిలో పోలీసుని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అంబేద్కర్ గురుకులంలో ఘనంగా యోగా దినోత్సవం

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: అంతర్జాతీయ పదవ యోగ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థునులతో పలు యోగాసనాలు వేయించారు. ఈ క్రమంలో ఎంపీడీవో తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా వేయడం వలన శారీరిక దృఢత్వం,మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా మానసిక ఒత్తిడి నుండి దూరముగా ఉండవచ్చునని తెలిపారు. ఎంఈఓ పర్సు వెంకట్రావు మాట్లాడుతూ యోగా అనేది కేవలం శరీరానికి సంబంధించిందే కాదు మానసిక సమస్యలు రాకుండా చేస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ బెజవాడ రాణి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ప్రతిరోజు ఉదయం విద్యార్థునులు యోగాభ్యాసం తోనే వారి దినచర్య మొదలవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వైస్ ప్రిన్సిపాల్ విజయభారతి,జె శ్రీలక్ష్మి,బి.ప్రసన్న లత,ఎల్ వెంకటేశ్వరరావు అశోక్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడి అధిగమించడానికి యోగ ఉత్తమమైన మార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్

ఏలూరు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు శుక్రవారం న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికు యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి ఫోక్సో జడ్జ్ ఎస్.ఉమా సునంద,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఐ.శ్రీనివాసమూర్తి,అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె.కె.వి.బుల్లి కృష్ణ, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.మాస్టర్స్ శివ చలమల యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు.

విద్యా వ్యాపారంపై ఎస్ఎఫ్ఐ ఆందోళన

భీమవరం,మేజర్ న్యూస్ : పట్టణంలో ఉన్న నారాయణ విద్యాసం స్థలలో విద్యాహక్కు చట్టాన్నికి వ్యతిరేకంగా విద్య వ్యాపారం జరుగుతుంది అని భీమవరం పట్టణ కమిటీ కార్యదర్శి జి.గణేష్ అన్నారు. స్థానిక వంశీకృష్ణ నగర్‌లో ఉన్న నారాయణ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ విద్యా సామాగ్రిని 7000 నుంచి 15000 వరకు విక్రయిస్తున్నారని ఈ సమాచారాన్ని అనేకసార్లు విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడంతో భీమవరం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ విద్యా సంస్థ వద్ద ఆందోళన చేబట్టింది దీనితో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్ అక్కడకు చేరుకొని పాఠశాల సిబ్బందికి హెచ్చరించి విద్యాసామాగ్రిని సీజ్ చేశారు. ఈ పోరాటాన్ని ఉద్యమంగా మలిచి రాష్ట్రవ్యాప్తంగా విద్యా వ్యాపారం అడ్డుకుం టామని తెలియజేశారు.